# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, అక్టోబర్ 10, 2023 — పేజీలు :




ఎన్నికల సంఘం నిబంధనల మేరకు

## ఎన్నికల పటిష్ట నిర్వహణకు సన్నద్ధం కావాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
- **ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు**

**వరంగల్, అక్టోబర్ 9, మనం బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల కనుగుణంగా ఎన్నికలు పటిష్టంగా నిర్వహించుటకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై పై అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3 న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. 2023 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 80 ఏళ్ళ పై బడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని, దీనికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు -మిగతా 2లో

ఎన్నికల కమిషన్

## నిబంధనలు పాటించండి

- **ఈఆర్ఓ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా**
- **అధికారులు, సిబ్బంది కి ఎన్నికల నియమావళి పై అవగాహన**





**జిడబ్ల్యుఎంసీ, అక్టోబర్ 9, మనం న్యూస్ :** ఎన్నికల కమిషన్ నిబంధనలు( గైడ్ లైన్స్) ఖచ్చితంగా పాటించాలని ఈఆర్ఓ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి) అవగాహన పై అధికారులు, సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈఆర్ఓ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటలలో బల్దియా పరిధిలోని నియోజకవర్గాల పరిధిలో గల ప్రభుత్వ విశ్రాంత గృహాలు, పాఠశాలలు, విద్యా సంస్థల పైన ఉన్న వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్ లు, పెయింటింగ్ లు వెంటనే తొలగించాలని, పరకాల నియోజక వర్గానికి చెందిన 3 డివిజన్ లు, వర్ధన్నపేట కు చెందిన 13 డివిజన్ లు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో మొత్తం డివిజన్ లు బల్దియా పరిధి లోకి వస్తాయని, కోడ్ అమలులోకి వచ్చిన 48 గంటలలో పబ్లిక్ స్థలాలు, పార్క్ లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలని ముఖ్య అరోగ్యాధికారి, శానిటరీ సూపర్‌వైజర్ లు సమన్వయం చేసుకుంటూ అట్టి రాతలు తొలగించేలా చూడాలని, 72 గంటలలో పబ్లిక్ స్థలాల్లో, ప్రైవేటు ప్రాపర్టీస్, అపార్ట్‌మెంట్ లు, సూపర్ మార్కెట్ లు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు పాఠశాలల పై రాజకీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించాలని, బిల్ కలెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్ లు, శానిటరీ జవాన్ లు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు యూనిట్ గా ఏర్పడిన ఇందులో ఆర్ఐ లు, ఆర్ఓ లు కూడా ఉంటారని ఇందులో టిపిబిఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని వీరిపై అసిస్టెంట్ -మిగతా 6లో

బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరినీ

## కాపాడుకునే జిమ్మేదారి నాది

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 9, మనం ప్రతినిధి :** ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వనా ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నేడు కాంగ్రెస్, బీజేపీ నుండి 13 వ డివిజన్ యూత్ నాయకులు దేవర విజయ్ కుమార్ చిన్న, చింతం రాజేష్, దడిగల దేవకృష్ణ రెడ్డి, మన్పాటి శేఖర్, దాయిధ ఇమన్యుయల్, సమియల్ రాజ్, నిల్సన్, సిద్దు, హరీశ్, కూతటి సందీప్(గని), కొత్తకొండ ఆదిత్య, వెంకట్ రమేష్, పృథ్వీదర్ రెడ్డి తో పాటు సుమారు 50 మంది యూత్ నాయకులు ఏకశిలా కాలనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో వారందరు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ అభివృద్ధిలో బాగంగా జిల్లా కేంద్రం, నూతన కలెక్టరేట్, -మిగతా 6లో

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు

## ప్రతి ఒక్కరూ సహకరించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్. పి.ప్రావీణ్య**
- **ఎన్నికల ఉల్లంఘున ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూం ఏర్పాటు**
- **టోల్ ఫ్రీ నంబర్ 1950, 0870 2530811, వాట్స్ అప్ నెం. 9154252936**




**వరంగల్, అక్టోబర్ 9, మనం ప్రతినిధి :** జిల్లాలో అసంబ్లీ ఎన్నికలు నిష్పక్షపా తంగా, ప్రశాంతంగా నిర్వ హించుటకు అందరూ సహక రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రకటన వెలువరించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి -మిగతా 2లో

## ఎర్ర మణెమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ



**మంగపేట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** మంగపేట మండల కమలాపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్ర మణెమ్మ గత కొద్దీ రోజుల క్రితం స్వర్గస్థులు అవ్వగ ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆమె నివాసం వద్దకు వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా శ్యాంలాల్, జిల్లా కార్యనిర్వాహన కార్యదర్శి సిద్ధంశెట్టి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు బేవార సత్యనారాయణ, చింత చంద్రవతి, విరగాని వెంకటేశ్వర్లు, చింతం రవి, తోట అశోక్, గూడూరు రంజిత్, మిరియాల శైలజ, వడ్లకొండ భాను, కోటమ్మ, గంగుల, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల పటిష్ట నిర్వహణకు సన్నద్ధం కావాలి

**మొదటి పేజీ తరువాయి....** చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాతపూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, అక్టోబర్ 30 వరకు వచ్చే నూతన ఓటరు దరఖాస్తులను పరిశీలించాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్ఓ లు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన

# కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

**-రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే**
**-అన్నీ వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే**
**-మాట తప్పే అలవాటు, మడమ తిప్పే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదు**
**-ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, అక్టోబర్ 9, మనం న్యూస్ :** మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ సోమవారం తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగిన బహిరంగ సభలో ప్రవేశపెట్టిన గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఖచ్చితంగా 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.

1. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500, 500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
2. రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు పెట్టుబడి సహాయం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు సంవత్సరానికి, 500 రూపాయలు వరి పంట కు పంట బోనస్
3. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 ల యూనిట్ల విద్యుత్తు ఫ్రీ
4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం
5. యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్
6. చేయూత పథకం కింద 4 వేల రూపాయలు వృద్ధులకు నెలవారి పింఛన్లు 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, తుక్కుగూడ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రకటించిన హామీలను గడపగడపకు, వాడవాడనా వివరించాలి, ములుగు జిల్లా లో మల్లంపల్లి ని మండలం చేసిన, ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడంలో, ఏటూరునాగారం డివిజన్ అవడం కూడా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో పదేపదే ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మంజూరు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజులలో వెంటనే ప్రకటించిన గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, రాజుపేట ను మండలంగా ప్రకటిస్తామని, ఈ సందర్భంగా తెలుపుతూ ప్రతి ఒక్క కార్యకర్త కూడా కలిసి గట్టిగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హామీలను ప్రజలకు వివరించాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ & బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్ %డ=×% జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా సెక్రటరీలు తుడి భగవాన్ రెడ్డి, మసిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా శ్యా%శీ%లాల్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఉజ్వల్, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధికొండ కాంతారావు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకటి సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి ఏంపెల్లి సమ్మయ్య, బీసీసెల్ మండల ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ హిదైతుల్లా, ఎన్ ఎస్యుఐ మండల అధ్యక్షులు బోడ జయరాజ్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పల్నాటి సంతోష్, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, మహిళ నాయకురాల్లు, యువజన కాంగ్రెస్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలి





**మొదటి పేజీ తరువాయి....** వచ్చిందన్నారు. నవంబర్ 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారని 10 వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చునని 13 న స్క్రూటి ని జరుగుతుందని, 15 న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 30 న ఎన్నికలు జరుగుతా యని, డిసెంబర్ 3 న ఫలితాలు వెలువడడంతో డిసెంబర్ 5 న ఎన్నికలు సమాప్తం అవుతాయని అన్నారు. వరంగల్ జిల్లాలోని 103, నర్సంపేట, 106 వరంగల్ తూర్పు 107, వర్ధన్నపేట నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 7,33,454 మంది ఓటర్లు కాగా మహిళలు 3,72,181, పురుషులు 3,60,915 మంది , 18-19 యువ ఓటర్లు 18,541 మంది ఉన్నాయన్నారు. పిడబ్ల్యుడి వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసామని, జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అభ్యర్థులు ముందుగా ప్రకటనలు ఇస్తే ఎంసిఎంసి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఓటర్లు ముందస్తుగా వారి ఓటును ఆన్లైన్లో చెక్ చేసుకోవాలన్నారు. ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వారికి ఇష్టం వచ్చినవారికి ఓటు వేయాలన్నారు. జిల్లా లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా సజావుగా నిర్వహించించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ఫిర్యాదుల కొరకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1950, 0870 2530811, వాట్స్ అప్ నెం. 9154252936 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సోమ వారం నుంచి అమల్లోకి వస్తుందని 24 గంటలు, 48, 72 గంటల్లో పాఠశాలలో విద్యాలయ సంస్థలపై ప్రైవేట్ ప్రాపర్టీస్ అపార్ట్మెంట్స్, షాపింగ్ మాల్స్ లలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు బ్యానర్లు పోస్టర్లు పెయింటింగ్ తొలగిం చుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవరర్గానికి కు ఆర్డీవో కృష్ణవేణి, వరంగల్ తూర్పు కు జిడబ్ల్యుఎం సి కమిషనర్ రిజ్వానా భాష షేక్, వర్ధన్నపేట నియోజకవర్గానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని, వాకాడే రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహ రిస్తారని అన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు, మోసాలు జరగకుండా సి-విజిల్ మొబైల్ యాప్ను వినియోగి స్తున్నట్లుగా కలెక్టర్ ప్రకటించారు. ఈ ఫ్రీ యాప్ అన్ని రకాల ఆండ్రాయిడ్ ఫోన్లలో వాడొచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఏవైనా ఉల్లంఘనలు జరుగుతున్నా, అవకతవకలు జరిగినా ఈ సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. వెంటనే ఎన్నికల సంఘం ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లోపు స్పందిస్తుందని చెప్పారు.

సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల్లో జరిగే అక్రమాల గురించి ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడడం, అభ్యర్థుల దుష్ప్రవర్తన, ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి వాటిని పౌరులు గుర్తించినట్లయితే, వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అప్పటికప్పుడే తప్పునకు సంబంధించిన ఫోటోలు లేదా వీడియోలు యాప్లో అప్లోడ్ చేయడం ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చని, ఎలాంటి గుర్తింపు లేకుండా అనామక వ్యక్తిగా కూడా ఈ యాప్లోకి లాగిన్ అవ్వచ్చని అన్నారు. ఎన్నికల్లో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసీ ) ఏర్పాటు చేయడం జరిగిందని, రాజకీయ ప్రకటనలు సంబంధిత ఎంసిఎంసీ నుండి ముందస్తు ధృవీకరణ పొందిన తదుపరి పబ్లిషింగ్, టెలికాస్ట్ చేయాలన్నారు.

## నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం సాయి రమణ

### -ఉత్తర్వులు జారీ చేసిన సిపి ఏవి రంగనాథ్



**నర్మెట్ట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** నర్మెట్ట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎం సాయి రమణ ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి




**చిల్పూర్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఘన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ అన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన ఘన్పూర్ గ్రామపంచాయతీలో సోమవారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పినమల్ల గద్దర్ సాంబయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భావండ్లపల్లి చిరంజీవి, ముఖ్యర సంపత్ కుమార్ ల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై పాటలు పాడుతూ అవగాహన కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటును ప్రజాస్వామ్య బద్దంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం జనసైనికుల కుటుంబానికి భరోసా

### -జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి



**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ క్రియాశీలక సభ్యత్వంతో జనసైనికుల కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ క్రియాశీల సభ్యులకు పార్టీ అందించిన సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు అధినేత ఐదు లక్షల ప్రమాద భీమా అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో జనసేన బలపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బరిలో నిలిచెందుకు అన్ని విధాలుగా సిద్దమైనట్లు తెలిపారు. భారాస, కాంగ్రెస్ లకు బలమైన పోటీ జనసేన పార్టీ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రజాక్, పవన్, సాయి, వినయ్ ప్రశాంత్, రాంబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం వచ్చిన వెంటనే అప్రమత్తం కావాలి





### -డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ప్రకాశ్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ప్రకాశ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిధిలోని ఎర్రగడ్డ తండాలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక సిబ్బందిని కలిసి మందులు తీసుకోవాలని ఒకటి రెండు రోజుల్లో తగ్గకుంటే వెంటనే పై దవాఖానకు వెళ్ళాలని సూచించారు. ఈ సందర్భంగా తండాలో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సరోజ, సిహెచ్ఓ వెంకటేశ్వర రావు, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది శివాజీ, సార్యా, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న వారిని ఘనంగా సన్మానించిన సుదర్శన్ గౌడ్



**హనుమకొండ, అక్టోబర్ 9, మనం న్యూస్ :** డాక్టర్ చల్లా మధు సూదన్ డిఐఓ పదోన్నతి పై డిఎం అండ్ హెచ్ఓ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు వెళ్ళుచున్న సందర్భంగా మంచిక ప్రమోద్ కుమార్ గౌడ్ పదోన్నతి పై ఆఫీస్ సూపరింటెండెట్ గా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కె వెంకట రమణ, డిఎం హెచ్ఓ బత్తిని సుదర్శన్ గౌడ్ స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల ఐఖ్య వేదిక, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ (టీజిపిఏ) జిల్లా నాయకులు, పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (3194) రాష్ట్ర నాయకులు కొప్పు ప్రసాద్, ఎండి ఫయాజ్, వివిధ సంఘాల నాయకులు, వి పద్మజా దేవి, జిల్లా ఉప మాస్ మీడియా అధికారులు ఈదురు అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, రాజ్ కుమార్, నర్సింహా రెడ్డి, పి ప్రసాద్, బూర రవీందర్, రేపూరి ప్రకాష్ రెడ్డి, అడప వేంకట రమణ, శ్రీనివాస్, కె సంపత్, శ్రీనివాస్, రవీందర్, రజనీకాంత్, రాధిక, త్రివేణి, అవినాష్, సృజన, సుధారాణి, సరళ, రాజ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### గోండ్వానా సంక్షేమ పరిషత్

## రాష్ట్ర కార్యదర్శిగా పూనం సాయి



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 9, మనం న్యూస్ :** గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా పూనం సాయిని నియమించారు. ఈ మేరకు సోమవారం భద్రాచలంలోని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. అలాగే గోండ్వానా విద్యార్థి సంక్షేపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇర్పా ప్రకాష్ ను నియమించారు. సంఘం అభివృద్ధికి పాటుపడాలని, ఆదివాసి పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. తనను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు సాయం సత్యనారాయణకు పూనమ్ సాయి కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామైక్య భవన నిర్మాణ

## పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలో గ్రామైక్య మహిళా సంఘ నూతన భవన నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివో అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, గోపు మమతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మహిళలకు నూతన భవన నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని సుమారు 25 లక్షలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివో సంఘం అధ్యక్షులు యాటకల్ల శ్రావణి, హంస స్వప్న, వివో లు మారేల్లి కోమల, ఆమని, సుధా మంజుల, సీసీ కటయ్య, ఎంఎస్ఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత కేసీఆర్



**నర్మెట్ట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, ఎంపీటీసీ ల అధ్యక్షుడు కళ్యాణం మురళి, జెడ్పి కో ఆప్షన్ ఎండి గౌస్, నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూపాయలు 19.70 లక్ష లతో సిసి రోడ్లు మురుగు కాలువలు, రూ. ఐదు లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్, మచ్చుపాడులో రూపాయలు 40 లక్షలతో సిసి రోడ్లు, మురుగు కాలువలు, హనుమంతపూర్ లో ఐదు లక్షలతో యాదవ కమ్యూనిటీ హాలు నిర్మాణం, రూ. 10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం భూమి పూజలు చేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పగడాల విజయ నర్సయ్య, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతకింది సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, ఎస్ ఆర్ల ఉపేంద్ర, ఖాతా పవన్ కళ్యాణ్, నాయకులు సుధాకర్ నక్కల రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## పెరుక భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నన్నపునేని



**ఖిలా వరంగల్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ లో మాజీ కార్పొరేటర్ అచ్చ లక్ష్మీ విరేశ్ బాబు, అచ్చ విద్యాసాగర్ స్వంత భూమి అయిన 650 గజాల స్థలాన్ని పెరుక కుల కమ్యూనిటీ హాల్ కోసం బహుకరించారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను పెరుక భవనానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 25 లక్షలు కేటాయించి సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ కార్పొరేటర్ వారి కుటుంబ సభ్యులు పెరుక కుల సంఘ భవనానికి తమ సొంత స్థలానికి ఇవ్వడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డివిజన్ సంగరబోయిన విజయ్, డివిజన్ ఇంచార్జ్ బిళ్ల రవి, పెరుక సంఘ పెద్దలు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# నేడు మాన్యవర్ కాన్షిరాం వర్ధంతి



**వాజేడు, అక్టోబర్ 9, మనం న్యూస్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శి రాజకీయ కోవిదులు, శాస్త్రవేత్త, అయినటువంటి మాన్యవర్ కాన్షిరాం వర్ధంతి 9 అక్టోబర్ 2006. దేశంలో అణగారిన కులాలకు ఆయన ఒక హీరో బలహీన వర్గాల ను అణచివేస్తున్న కులవివక్షతను ఎదిరించి బలహీనవర్గాలను బలమైన బహుజన శక్తిగా మారెందుకు కృషిచేసిన మహానేత మాన్యవర్ కాన్షిరాం. ఓటు హమారా రాజ్య తుమ్హారా నహి చలేగా నహి చలేగా అనే నినాదంతో అగ్రకుల రాజ్యాధికారాన్ని ప్రశ్నించిన రాజకీయవేత్త. పాలితులుగా ఉన్న బహుజనులను పాలకులుగా మార్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహా రాజకీయవేత్త, వ్యూహకర్త, కాన్సిరాం. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజకీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు బహుజన రాజ్యాధికారానికి బాటలు వేసిన మహనీయుడి వర్ధంతి అక్టోబర్ 9. పంజాబ్ రాష్ట్రం రోఫర్ జిల్లాలో ఖ్యాస్ పూర్ గ్రామంలో భీష్ణ సింగ్ కౌర్, హరి సింగ్, దంపతులకు 1934 మార్చి 15న కాన్షిరాం జన్మించారు. ఆయన పూర్వీకులు మిలిటరీ ఉద్యోగులు అయినందువల్ల కాన్సిరాం చిన్నతనం నుంచే ఆత్మగౌరవం, క్రమశిక్షణతో, కూడిన జీవితం అలవడింది. అయిన స్వతహాగా హేతువాది, మానవతావాది. ఆయన గ్రాడ్యుయేట్ బిఎస్సి పూర్తి చేసిన అనంతరం 1958లో మహారాష్ట్ర పూనే సమీపంలో కిర్కీ లో కేంద్ర రక్షణ శాఖకు చెందిన ఎక్స్ప్లోసివ్ రీసెర్చ్ డిఫెన్స్ లేబరేటరీలో చేరాడు. అక్కడ సహచర ఉద్యోగులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి, వాల్మీకి జయంతికి సెలవుల గురించి పై అధికారులను ప్రశ్నించి సస్పెన్షన్ కు గురి అయ్యాడు. అనంతరం తన తోటి వారిని తిరిగి ఉద్యోగం చేర్పించడంలో అంబేద్కర్ వాల్మీకిల జయంతులను సెలవులుగా ప్రకటించాలని పోరాటం చేసి విజయం సాధించాడు.

అంబేద్కర్ రాజకీయ సిద్ధాంత స్ఫూర్తితో ......

1971 లో కాన్షిరాం తన ఉద్యోగాన్ని వదిలేసి, పెళ్లి, కుటుంబం, గురించి ఆలోచించకుండా అంబేద్కర్ రాజకీయ సిద్ధాంతం స్ఫూర్తితో బహుజన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగాడు. అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన రచనను అధ్యయనం చేసి ఆయన రాజకీయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా లో 8 సంవత్సరాలు పనిచేసినాడు. అంబేద్కర్ తర్వాత ఆయన రాజకీయ ఉద్యమం మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ లోనూ, వెనుకబడి పోవడం గమనించాడు. మహా రాష్ట్రంలో అంబేద్కర్ రాజకీయ ఉద్యమం అంతరించి పోయింది. అంబేద్కర్ వదులుగా తమను పిలుచుకునేవారు చెంచాలుగా, దళారులుగా మారిపోయారు. ఈ విషయాన్ని గమనించి తనదైన శైలిలో ముందుకు తీసుకుపోవాలని అయితే రాజకీయేతర మూలాలను బలోపేతం చేసిన తర్వాతే రాజకీయ ఉద్యమం చేయాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగులను సంఘటితం చేయడం మొదలుపెట్టి ఉద్యోగ సంఘాల ఏర్పాటు చేశాడు. చివరకు ఐదు సంవత్సరాల కఠోర దీక్ష, శ్రమ, అధ్యయనం, పరిశీలన తర్వాత బామ్ సేప్ అనే పేరుతో ఉద్యోగ సంఘాన్ని ప్రారంభించాడు.

**బామ్ సేఫ్ నిర్మాణం ..........**

ఏ సమాజం నుంచి పుట్టామో ఆ సమాజం రుణం తీర్చుకోవాలని ఉద్యోగులకు బోధిస్తూ పే బ్యాక్ టు ద సొసైటీ, అనే నినాదంతో బామ్ సేఫ్ సంస్థను స్థాపించి, బహుజన సమాజానికి ఉద్యోగులు తమ ఆలోచనను, ధనాన్ని, సమయాన్ని, కేటాయించాలని కోరారు. రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులను చైతన్యపరిచాడు. అంబేద్కర్ ఇజం పునర్జీవిస్తుందా అనే అంశంపై దేశవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించి అంబేద్కర్ రాజకీయ భావజాలాన్ని విస్తృతంగా బహుజనం లోకి తీసుకెళ్లి అంబేద్కర్ మేల రథయాత్ర పేరుతో అంబేద్కర్ జీవితాన్ని పోరాటాన్ని ఫోటోలను చిత్రపటాలతో ప్రదర్శిస్తూ తొమ్మిది రాష్ట్రాలలో అంబేద్కర్ సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అట్టడుగు స్థాయి నుంచి అధికారం సాధించే స్థాయికి ఎదగాలని కాన్షిరాం తన ప్రసంగాల్లో పదేపదే బోధించేవాడు. బాంమ్ సెప్ సంస్థ ద్వారా వేలాది క్యాడర్ క్యాంపులు, సెమినార్లు, వర్క్ షాప్, లు నిర్వహించాడు. ఆయన సంఘటన్ అనే పత్రికను స్థాపించాడు. బుద్దిస్ట్ రీసెర్చ్ సెంటర్ స్థాపించాడు. బహుజన వెనుకబడిన వర్గాలను తమ చేతుల్లో కీలుబొమ్మలుగా చెంచాలుగా అగ్రకులాలు ఎలా ఉపయోగించుకుంటున్నాయో తనదైన శైలిలో చెంచాయగం పుస్తకంలో వివరించారు.

**బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భావం .......**

1984 ఏప్రిల్ 14న ఢిల్లీలో లక్షలాది ప్రజల సమక్షంలో నీలి జెండాలు రెపరెపలాడగా బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భవించింది. బహుజనులలో ఓటు చైతన్యాన్ని పెంచేందుకు తమ ఓటు తమకే వేసుకునేందుకు అగ్రకుల పార్టీలకు ఓటు అమ్ముకోకుండా ఉండేందుకు వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కాన్షిరాం విస్తృతంగా ప్రచారం చేశాడు. ఓట్లు మావి, రాజ్యం మీద ఇకపై సాగదు అంటూ బహు జనుల్లో రాజకీయ చైతన్యాన్ని నింపుతూ కాన్షిరాం తన ప్రస్తానాన్ని కొనసాగించాడు. రాజకీయ కార్యక్రమాలను రూపకల్పన చేసి రాజ్యాధికారి సిద్ధాంతాన్ని అద్భుతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళే ఒక మిషనిరిగా రాజకీయాలు నడిపిన మహా రాజకీయ కోవిదుడు కాన్షిరాం. రాజకీయ కార్యచరణ ద్వారా సామాజిక పరివర్తన, ఆర్థిక విముక్తి సాధ్యమని కాన్షిరాం దృఢంగా విశ్వసించేవాడు. రాజకీయ ఉద్యమాన్ని ఎలా నడపాలో నేను బాబాసాహెబ్ నుంచి నేర్చుకున్నాను అని ఆయన తరచూ అనేవాడు. తద్వారా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి బెహన్ జి మాయావతిని నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత మాన్యవర్ కాన్షిరాందే. కాన్షిరాం అట్టడుగు సమాజం నుంచి నీతి నిజాయితీ నిబద్ధత సమర్థత కలిగిన లక్షలాదిమంది నాయకులను కార్యకర్తలను తయారు చేసి కింది వర్గాల ప్రజలను ఉన్నత వర్గాల ప్రజలుగా ఎలా పరిపాలించాలో వివరించాడు. బానిస కులాలను పాలకులుగా ఎదిగేలా చేశాడు. రాజకీయ వ్యూహరచనలు అంబేద్కర్ కు కాన్షిరాంకు ఏ ఏకరూపత కనిపిస్తుంది. కాన్షిరాం రాజకీయ వనరులు రెండు మార్గాల ద్వారా సమకూర్చుకున్నాడు. ఒకటి కార్యకర్తలను తయారు చేసి పటిష్టమైన రాజకీయ పార్టీ నిర్మించడం, రెండవది బహుజనుల సాంస్కృతిక అంశాలను రాజకీయ అధికారం అనే అంశంపై చర్చగా మార్చాడు. సామాజిక పరివర్తన ఆర్థిక విముక్తి కోసం పాదయాత్ర చేస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తూ తాను బహుజన సమాజాన్ని నిర్మించే ఉద్యమ ఆర్గనైజర్ ని అని నిరూపించుకున్నాడు. కాన్షిరాం ఈనాడు భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు కానీ దేశంలో 90 శాతం ఉన్న బహుజనులకు దిశా నిర్దేశం చేసిన ఒక బలమైన సంస్థ నిర్మించి ఇచ్చి బీఎస్పీ ఉద్యమాన్ని స్ఫూర్తిదాయకంగా ఆయన వారసత్వ సంపదగా మనకు అందించాడు. ఆయన చూపిన బాటలో నడిచి బహుజన రాజ్యాధికార లక్ష్యాన్ని సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి.

## ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చుతున్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ ప్రజల చిరకాల వాంఛ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృషితో అన్ని హంగులతో నిర్మాణం కానున్న నూతన బస్ స్టేషన్ కు ఇటీవలే మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన విషయం విధేయతమే అందులో భాగంగా శుక్రవారం నూతన బస్టాండ్ పనులు ప్రారంభం అయిన సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ చింతాకుల అనిల్, జెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్, ఆర్టీసీ అధికారులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు

# వాగ్య నాయక్ విగ్రహావిష్కరణ



**నెక్కొండ, అక్టోబర్ 9, మనం న్యూస్ :** లంబాడ గిరిజనులను ఎస్టి జాబితాలో చేర్చుటకు తన జీవితకాలం కృషిచేసిన త్యాగశీలి బంజారా ముద్దుబిడ్డ వాగ్యనాయక్, సోమవారం వాగ్య నాయక్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాల్సిన చరిత్ర లావుడ్యా వాగ్యా నాయక్ ఆనాటి కాలంలోనే తమ జాతి సంస్కృతిక హక్కులను గుర్తించాలని సువిశాల భారత దేశాన్ని చుట్టుముట్టిన ఆత్మగౌరవ పోరాట యోధుడు వాగ్య నాయక్. నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అయాంలో ఇందిరా గాంధీ చుట్టూ తిరిగి విరామ మెరుగక శ్రమించి రిజర్వేషన్ ను సాధించారు. అంతేగాక డెబ్బై ఎండ్ల క్రితమే గిరిజనుల ఐక్యత కొరకు నిధులను సేకరించి వసతి గృహాలను నెలకొల్పి జాతిని ఐక్యం చేశాడు. కానీ రిజర్వేషన్ మేమే ఇచ్చామని అమాయక గిరిజనుల ఓట్లు దండుకుని వారి హక్కుల కోసం పోరాడిన మహానుభావుని చరిత్రను మాత్రం విస్మరించారు. ఎక్కడా కూడా వారి ఘన కీర్తిని త్యాగ నిరతినీ ప్రస్తావించిన నాయకుడే లేడు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు కెసీఆర్ ని ఒప్పించి మహానుభావులు వాగ్య నాయక్ పేరు మీదనే గ్రామ పంచాయితీ ఉండాలని నిర్ణయించి తీర్మానించాము నేడు ఇదే గ్రామంలో వారి నిలువెత్తు విగ్రహాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకం. తెలంగాణ ప్రభుత్వం 10 శాతం రిజ్వేషన్ తో పాటు ఎంతోమంది గిరిజన బిడ్డలకు రాజకీయ భవష్యత్తునిచ్చింది. ఈ కార్యక్రమం సందర్భంగా లంబాడా గిరిజనుల ఆత్మ గౌరవ ప్రతీక ఐనట్టి వాగ్య నాయక్ చరిత్రను తెలంగాణ విద్యా పాఠ్య పుస్తకాల్లో పొందు పర్చే విధంగా నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఒడిసిఎమ్ఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, స్థానిక సర్పంచ్ లావుడ్య హరికిషన్, జెడ్పీటీసీ లావుడ్య సారోజన, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, స్థానిక ఎంపిటిసి పాల్గొన్నారు.

# సీతక్క ములుగు జిల్లాలో గెలుస్తుంది

**-ఐఎన్‌టియూసీ మంగపేట మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి**



**మంగపేట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టియుసి మంగపేట మండల అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భంగా పుల్లూరి తిరుపతి మహిళా ప్రధాన కార్యదర్శి దనసరి సీతక్క కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క ఎప్పుడు యువకులకు అండగా ఉంటుందని, ములుగు నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా అక్కను గెలిపించుకోవడానికి యువకులమైన మేవు ఎప్పుడూ ముదుంటాం, ఖచ్చితంగా కష్టపడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపెల్లి సమ్మయ్య, గాజర్ల రాజు, గొనె నాగేష్, నైనారపు రాజు, గద్దల సాయి, ఎల్‌పి కిరణ్, గుగ్గిళ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలంలోని బొక్కలగుడ లో టిఎస్ఎస్ కళాకారుల వర్ధన్నపేట టీం లీడర్ గొలుసుల రంజిత్ ఆధ్వర్యంలో కళాకారుల ఆటపాట జరిగింది. కళాకారులు తమ పాటల ద్వారా బొక్కలగుడలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజలకు పాటల ద్వారా వివరించారు. బొక్కలగుడలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులంతా తమ పేర్లను ఓటరు జాబితాలో చేర్చుకోవాలని ఓటర్ ఐడిని పొందాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఓటును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గొలుసుల రంజిత్, మోరి సంపత్, బరిగల బాబు, ఈజ్జగిరి గణేష్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, అక్టోబర్ 9, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణ పరిధిలో అర్హులైన నిరుపేద ముస్లిం మైనారిటీ మహిళలు 50 మందికి సోమవారం ఉచిత కుట్టు మిషన్లను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్, పట్టణ పార్టీ అధ్యక్షులు ముస్లిం మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నరేందర్**



**వరంగల్ టౌన్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36 వ డివిజన్ లో బిజెపి కాంగ్రెస్ నుండి దాసరి భిక్షపతి, కొండపర్తి నర్సింహ చారి, రాయపురం సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరేందర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై వారి వెంట నడవాలని బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు. తనను నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటానని రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి వరంగల్ తూర్పు నియోజకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ఏలుపుకొండ యాకయ్య, డివిజన్ ముఖ్య నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు హాజరయ్యారు



# శ్రీ కామాక్షి మహిళా సంక్షేమ మండలి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** గవిచర్ల క్రాస్ రోడ్డు వద్దనున్న జీకే లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన శ్రీ కామాక్షి మహిళా సంక్షేమ మండలి వార్షికోత్సవం, బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళామణులకు వార్షికోత్సవం, ముందస్తుగా బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు పగిడిపెల్లి పద్మ, శ్రీ కామాక్షి మహిళా సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకునే జిమ్మేదారి నాది




**మొదటి పేజీ తరువాయి....** బస్ స్టేషన్, మెయిన్ రోడ్లతో పాటు అంతర్గత సిసి రోడ్లు పూర్తి చేసి ఉద్యోగ ఉపాది అవకాశం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టడం జరిగిందన్నారు అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో మన తలాపున మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి ఇప్పటికే మూడు కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగింది. తనకు అవకాశం ఇచ్చిన 5 సంవత్సరాలలో వ్యవధిలో రెండు సంవత్సరాలు కరోనాలో పోయిందని మిగిలిన ఈ కొద్ది కాలంలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే అన్నారు.కరోనా సమయంలో తనకు సాధ్యమైనంత మేర రేషన్ పంపిణీ చేయిస్ ప్రజలకు కాపాడుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఎన్నికలు రాగానే చాలా మంది వస్తారు కల్లబొల్లి మాటలు చెప్పి మనల్ని మభ్యపెట్టడానికి చూస్తారని మోసపో వద్దని ఇంనేడ్లు పరిపాలించింది వారేనని ఇన్నేండ్లు ఏమి చేయడం చేతగాని వారు ఇప్పుడేం చేస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇన్నేండ్లు ప్రజలకు కనిపించని నేడు నాయకులమని చెప్పుకునే వాళ్ళు ఒకరు వర్ధన్నపేట ఒకరు గీసుగొండ వాళ్ళని వారికి మన బాధలు ఏమి తెలుస్తాయన్నారు ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగిన తనకు ఇక్కడ పరిస్థితి ఇక్కడి స్థితిగతులు తనకు బాగా తెలుసని అందుకే గొప్పగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఒక్కసారి తనకు ఓటేస్తే వరంగల్ రూపురేకలు మార్చుమని మొన్న కెటిఆర్ వచ్చినప్పుడు కంపెనీ కావాలని ఆడగాము ఎన్నికలు అయిపోయిన తరవాత రెండు కంపెనీలు నెలకొల్పి ఉపాది కల్పిస్తామని వారు తెలిపారన్నారు.

నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నాం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి గొప్పగా ఉపాధి దొరుకుతుంది.

కళ్యాణాలక్ష్మి, షాదీముబారక్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు ఈ డివిజన్ కు సుమారు 180 గృహలక్ష్మి, డబల్ బెడ్ రూమ్స్ రాబోతున్నాయన్నారు. తాను మేయర్, ఎమ్మెల్యే అనే హోదాతో ఎప్పుడు గర్వంగా లేనని ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు 11 సార్లు, 55 ఏండ్లు అవకాశం ఇస్తే అజంజాహి మిల్స్, తోళ్ల పరిశ్రమ అమ్ముకున్నారు మనకు ఉపాది లేకుండా చేశారన్నారు. మనం గొప్పగా బతకాలని ఉచిత వైద్యం, మంచి విద్య సిఎంరిలీఫ్ ఫండ్, పండుగలకు బట్టలు, బిసి బంధు, దళిత బంధు, ఇలా ఒక ఇంటి పెద్ద తండ్రిలా మన గురించి ఆలోచించే గొప్ప నాయకులు కేసీఆర్ అన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక కేసీఆర్ ఆశీర్వాదంతో దేశాయిపేట, పోచమ్మమైదాన్, చౌరస్తా మిగతా రోడ్లు అన్ని పూర్తి చేసింది తానే అని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకునే జిమ్మేదారి తనదని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి తోపాటు డివిజన్ అధ్యక్షులు యాకుబ్, షాదీఖాన చేర్మెన్ ఆజం, ఏకశిలా కాలనీ అధ్యక్షుడు కంభంపాటి వెంకటేశ్వర్లు,సెక్రటరీ ఇమాన్యుయేల్, కంభంపాటి కుమార్, సోలేటి విజయ్, రాజేందర్ సింగ్, ఆసీఫ్, హిజాజ్, వహిద్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి

**మొదటి పేజీ తరువాయి...** సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్ ల పర్యవేక్షణ ఉంటుందని, ఎన్నికల నియమావళి అమలు సందర్భంలో క్షేత్ర స్థాయి లో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఈసిఐ నియమావళి ప్రకారం ఉద్యోగులు, బల్దియా లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల సిబ్బంది పార్టీల కండువాలు, జెండాలు ధరించడం, ఎన్నికల సమావేశాల్లో, ర్యాలీల్లో పాల్గొనడం నిషిద్ధం అని ప్రధానంగా పారిశుధ్య సిబ్బంది, ఆర్‌పి లకు అధికారులు అవగాహన కలిగించి పాల్గొనకుండా చూడాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని ఈఆర్‌ఓ అన్నారు. బిల్ కలెక్టర్, ఆర్‌ఐ లు, ఆర్‌ఓ లు, డిప్యూటీ కమిషనర్ లు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంజనీరింగ్ అధికారులు అగ్రిమెంట్ పూర్తి అయి టెండర్ ప్రక్రియ పూర్తి అయి గ్రౌండ్ ఐన అభివృద్ధి పనులు కొనసాగించాలని, వీటికి సంబంధించిన పూర్తి సమాచారం ను ఎస్‌ఈ లు తనకు అందజేస్తే డేటా బేస్ ద్వారా ఎన్నికల సంఘానికి నివేదించడం జరుగుతుందని, ఎన్నికల నిబంధన ప్రకారం ఎలాంటి సింగిల్ యుజ్ ప్లాస్టిక్ వినియోగించ కూడదని, ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీ విధించబడుతుందని ఈ సందర్భంగా ఈఆర్‌ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్‌ఈ లు కృష్ణ రావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్‌ఓ డా రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రెటరీ విజయలక్ష్మి, డిఎఫ్‌ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్‌ఓ రమేష్, టిపిఆర్ ఓ రాజేష్ కుమార్, డిసిపి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

